క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ప్రణయ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు

ఉరవకొండ: మండలంలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యువజన విభాగం జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి సమక్షంలో ఆమిద్యాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గుడిసె ఆనంద్, లక్ష్మి, ఉడేగోళం సంజీవ్, బళ్లారి ఎర్రిస్వామి, అద్దాల రామన్న వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ప్రణయ్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలోకి చేరామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, నింబగల్లు ఈశ్వర్, హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి

వజ్రకరూరు: రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకు కృషి చేస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఏడీసీసీ కార్యాలయంలో ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు సత్వరమే రుణాలు మంజూరు చేస్తామన్నారు. అలాగే డిపాజిట్లు, బంగారు రుణాలు, ఎల్‌టీ రుణాలు ,రైతులకు బీమా తదితర సదుపాయాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ బలరాముడు, అసిస్టెంట్ మేనేజర్ స్వప్న, రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఘనంగా మహా సంకీర్తన

ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం పుణ్యక్షేత్రంలో ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహా సంకీర్తన, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకానాథ చార్యులు, బాలాజీస్వామి ఆధ్వర్యంలో స్వామికి అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపక బృందం

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆవులదట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ క్రీడలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విజయభారతి, పీడీ శివశరణ మంగళవారం తెలిపారు. అండర్–14 కబడ్డీ పోటీలకు 9వ తరగతి విద్యార్థి కె.ప్రశాంత్, అండర్–17లో 8వ తరగతి విద్యార్థిని ఎం.లక్ష్మి , క్రికెట్‌లో 10వ తరగతి విద్యార్థి కె.కాళిదాస్, యోగా క్రీడకు 10వ తరగతి విద్యార్థిని కె.అమృత, వాలీబాల్‌కు 8వ తరగతి విద్యార్థి గోవిందరాజునాయక్ ఎంపికయ్యారన్నారు. వీరు ఈ నెల 24న రాష్ట్రస్థాయిలో వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారన్నారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు

ఉరవకొండ: స్థానిక ఆర్టీసీ డిపో వద్ద హమాలీ కాలనీకు వెళ్లే రహదారి పూర్తిగా ముళ్ల కంపలు పెరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గడంతో రెండు రోజుల క్రితం కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఆయన జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఈఓ గౌస్ సాహెబ్‌ను ఆదేశించారు. మంగళవారం ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు జేసీబీలు ఏర్పాటు చేసి జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు. పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం ప్రారంభం



ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

కుందుర్పి: మంత్రి ఉషశ్రీచరణ్ చొరవతో ఎట్టకేలకు మంగళవారం మలయనూరు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇటీవల మలయనూరులో పర్యటించిన మంత్రి నెల రోజుల్లో సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ.20 లక్షలు మంజూరు చేయించి సర్పంచ్ గోవిందమ్మ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి భారీ స్పందన

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గోపులాపురంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు ప్రకాష్‌చౌదరి, వైస్ సర్పంచు గోపాల్, స్థానిక నాయకుడు క్రిష్టారెడ్డితో కలసి ఆయన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున పార్టీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో విప్ మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే అందరి జీవితాలు బాగుపడుతాయన్నారు. మామనే వెన్నుపోటు పొడిచి పార్టీని కాజేసిన చంద్రబాబు లాంటి అవకాశవాదులను నమ్మి మోస పోవద్దని ప్రజలకు సూచించారు. 2014 ఎన్నికల్లో రైతు రుణమాఫీ, డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణమాఫీ, గర్భిణులకు రూ.10వేలు, ఆడపిల్ల పుడితే రూ.2లక్షలు... ఇలా 610 హామీలిచ్చిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు బాబుది మోసం దగకోరు పాలనైతే జగన్‌ది సంక్షేమ పాలనన్నారు. ఒక్క గోపులాపురం గ్రామంలో రూ.21.24 కోట్లను అందించారన్నారు. నీతి, నిజాయితీతో పరిపాలన సాగిస్తున్న జగనన్న మనందరి కోసం మరోమారు సీఎం కావాలని మీరంతా ఆయన్ను ఆశీర్వదించాలని ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ గూడెన్న, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు క్రిష్టారెడ్డి, పులచెర్ల బషీర్, సర్మస్, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, జక్కలవడికి రమేష్, హంపి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు అండగా నిలవండి

విడపనకల్లు: ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని, ప్రతి ఒక్కరూ ఆయనకు అండగా నిలవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే.ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు.విడపనకల్లు సచివాలయం–2 పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సచివాలయం పరిధిలో ప్రజలకు రు.48 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించారన్నారు. ఆర్.కొట్టాల గ్రామానికి వెళ్లే రహదారిలో 11.90 ఎకరాలు, ఎస్సీ కాలనీ దగ్గర 3,80 ఎకరాలల్లో అర్హులైన పేదలకు స్థలాలిచ్చి పక్కా ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. పట్టాలు పంపిణీలో కూడా తెలుగుదేశం నాయకులు రాజకీయం చేసి పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం నిరంతరం కోసం పరితపించే నాయకుడు కావాలో, లేక మీ ఓట్లతో గెలిచి ఏసి గదులో కూర్చొని మీ సమస్యలు పట్టించుకోకుండా స్వలాభం కోసం ఎక్కడో వ్యాపారం చేసుకుంటున్న మోసగాడైన పయ్యావుల కేశవ్‌కు నమ్మితారో మీరే నిర్ణయించుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, నాయకులు కరణం భీంరెడ్డి, బి.సుంకన్న, కురుబ గిరిబాబు, దేశాయ్ సిద్దార్థతో కలసి ఆయన వైఎస్సార్‌సీపీ జెండాను విశ్వ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు మోదుపల్లి రామాంజనేయులు, రామాంజనరెడ్డి, ఉమాశంకర్, ఎంపీటీసీ తిమ్మరాజు, విడపనకల్లు, ఉరవకొండ సొసైటీ చైర్మర్లు బోయ శ్రీరాములు, వలిసాబ్, రాష్ట్ర నాయకుడు గోపాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు కురుబ రమేష్, సచివాలయ కన్వీనర్ గాజుల చిన్న వెంకటేశులు, ఎంఎల్ఓ కుళ్లాయిస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు రోజా, కో ఆప్షన్ సభ్యుడు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కణేకల్లులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి



విడపనకల్లులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంలో జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లిలో బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు



బ్రహ్మసముద్రం మండలం తీటకల్లులో సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వజ్రకరూరు మండలం తట్రకల్లులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని 8వ సచివాలయ పరిధిలోని 11,12 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు గౌని లావణ్య, బండి అజయ్‌తో కలసి వారు ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. మోసపు హామీలతో మీ వద్దకు వచ్చే టీడీపీని వచ్చే ఎన్నికల్లో శాశ్వతంగా రాజకీయాల నుంచి తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు శారదమ్మ, పద్మజ, సాబిరాబీ, శ్రీలక్ష్మీ, గోవిందరాజులు, ఫకృద్దీన్, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యులు నజీర్, శ్రీనివాసులు, వన్నూరుస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని 17వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, పట్టణ కన్వీనర్ అరవా .శివప్ప, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని టి.వీరాపురం గ్రామంలో '' ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జెడ్పీటీసీ , పార్టీ మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మాధవరెడ్డి నాయకులు రేకులకుంట శివారెడ్డి, కొండాపురం, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్లు లక్ష్మిరెడ్డి, భీమన్న, సచివాలయాల మండల కన్వీనర్ మురారి, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గం: డి హీరేహాళ్ మండలంలోని మురడి, గుమ్మఘట్ట మండలం రంగచేడులో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలని అనే కార్యక్రమన్ని చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో డి హీరేహాళ్, గుమ్మఘట్ట మండల కన్వీనర్లు ఎం.వన్నూర్ స్వామి, గౌని కాంతారెడ్డి మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు గంగప్ప, హెచ్ కవిత, ఎంపీటీసీ మారె తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోరంపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ శోభారాణి, వాటర్ షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు బలరాం, శంకరయ్య, నాయకులు సోమశేఖర్ రెడ్డి, అనిల్, మాధవరెడ్డి, మంజునాథ్ రెడ్డి, వన్నూర్‌స్వామి, వెంకటేశులు, మల్లయ్య, దుర్గప్ప, పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం వై ఏపీ నీడ్స్ జగన్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, సర్పంచ్ సంధ్య, నాయకులు హరినాథ్, చంద్ర, పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండంలోని తీటకల్లు గ్రామ పంచాయతీలో వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓఆర్డీ వెంకటనాయుడు, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, శంకరప్ప, రామక్రిష్ణ, గురుస్వామి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండల పరిధిలోని బూదగవి గ్రామ సచివాలయ పరిధిలో ఏపీ వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు ధనంజయ, భీమేష్‌బాబు, రామాంజనేయులు, మాబు, సిద్ధరామప్ప, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్,పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య పాల్గొన్నారు. .

బెళుగుప్ప: మండలంలోని శ్రీరంగాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, సర్పంచ్ సాహితీరెడ్డి , ప్రోగ్రాం ఇన్‌చార్జ్, మాజీ మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, ఈఓఆర్డీ మాధవరెడ్డి, , పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, మారుతిరెడ్డి, ఆవులెన్న సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని కమ్మూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ చిన్న రంగారెడ్డి, వైస్‌ఎంపీపీ దేవ, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంగప్ప పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, సర్పంచు ధనలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, కిసాన్ సెల్ కార్యదర్శి శివలింగ, సచివాలయ కన్వీనర్లు సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాలవా.. బ్రిడ్జిని ఎందుకు బాగు చేయించలేదు?



కూలిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: కణేకల్లు చెరువులో పూడికతీత పేరుతో మీరు, మీ దొంగలు మెక్కిన రూ.2 కోట్లు... బ్రిడ్జి బాగు కోసం వెచ్చించి ఉంటే రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేదని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లు చెరువు అవుట్ ఫ్లో రెగ్యులేటర్ వద్ద కూలిన హెచ్చెల్సీ బ్రిడ్జిని డీఈఈ మద్దిలేటి, ఏఈఈ అల్తాఫ్‌తో కలసి మంగళవారం విప్ సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో చెరువు పూడికతీత అంటూ కాలవ శ్రీనివాసులు రూ.2 కోట్లు మంజూరు చేయించి... ఆ నిధులతో తుతూమంత్రంగా పూడికతీసి నిధులన్నీ మింగేశారన్నారు. అప్పుడెందుకు ఈ బ్రిడ్జి నీకు గుర్తుకు రాలేదు కాలవా? అంటూ కాపు ప్రశ్నించారు. అరకొర పూడికతీస్తే నీళ్లొచ్చాక ఏమీ కనబడదంటూ ధనదాహానికి పోయి పందికొక్కుల్లా రూ.రెండు కోట్లు కొట్టేశారన్నారు. అవుట్ ఫ్లో రెగ్యులేటర్లను తమ ప్రభుత్వం బాగు చేసిందన్నారు. చెరువు, చెరువు పరిధిలో ఉన్న ఆయకట్టు రైతులకు ఏమాత్రం మేలు చేయని నీవు ఇక్కడికొచ్చి ఫోజులు కొట్టి పిచ్చి కుక్కల్లా వాగితే వాస్తవాలను ప్రజలు మరిచిపోతారనుకొంటే అది నీభ్రమేనన్నారు. చెరువు షట్టర్లను నేను బాగు చేయించా... అలాగే ఏటా రెండో పంటకు నీళ్లు నిల్వ చేయించి సాగునీరిచ్చిన విషయాన్ని కాపు గుర్తు చేశారు. రెండో పంటకు నీరు కావాలంటే నీ మాదిరిగా రైతుల నుంచి డబ్బులు వసూళ్లు చేయలేదన్నారు. హెచ్చెల్సీ బ్రిడ్జి కూలిన ఘటన గురించి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తోపాటు కలెక్టర్ గౌతమితో చర్చించానన్నారు. సీఎం దృష్టికి కూడా తీసుకెళ్లి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ ఏడాది టీబీ డ్యాంలోకి తక్కువ నీరు రావడంతో హెచ్చెల్సీకి ఈ నెల 10న నీటి వాటా పూర్తయిందన్నారు. 10వ తేదీ హెచ్చెల్సీకి నీరు బంద్ అయితే వరి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతారని ఇటీవల పుట్టపర్తి పర్యటనలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి అదనంగా మరో టీఎంసీ వచ్చేలా చర్యలు తీసుకున్నానన్నారు. కణేకల్లు చెరువులో నీటి నిల్వ చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. హెచ్చెల్సీ ఆయకట్టు రైతులతోపాటు కణేకల్లు చెరువు పరిధిలో ఉన్న రైతులకు అన్నీ విధాలుగా ఆదుకుంటామన్నారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న తదితరులు కాపు వెంట ఉన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం 3గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

గ్రామైక్య సంఘం సభ్యుల మానవత్వం



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న గ్రామైక్య సంఘం సభ్యులు

కళ్యాణదుర్గం: మండలంలోని భట్టువానిపల్లికి చెందిన వెంకటేశ్వర గ్రామైక్య సంఘం పరిధిలోని ఝాన్సీ మహిళా సంఘంలో సభ్యురాలైన హనుమక్క కొంత కాలం క్రితం మృతి చెందింది. ఆమె కుమారుడు రామాంజనేయులు సైతం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆ సంఘం సభ్యులు తమ పొదుపు నుంచి బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. వారిని సీసీ తిప్పేస్వామి అభినందించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు లక్ష్మక్క, అశ్వని, వెంకటలక్ష్మి,గ్రామ సంఘం సహాయకురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.


మళ్లీ ముఖ్యమంత్రి జగనే కావాలి



సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగాలన్నా, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా ఏపీకి 'జగనే సీఎం కావాలి.. మళ్లీ మళ్లీ జగనే రావాలి' అనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. మంగళవారం డి హీరేహాళ్ మండలం హిర్దేహాళ్ వ్యవసాయ క్షేత్రం వద్ద సోషల్‌మీడియా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదలందరికీ సముచిత స్థానం కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు మార్గ నిర్దేశకురయ్యారన్నారు. కులమతాలు, పార్టీలు ఇలా ఏవీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఏపీ లో మాత్రమే డీబీటీ పద్ధతిలో అక్క, చెల్లెమ్మల ఖాతాలకు నేరుగా రూ.1.34 లక్షల కోట్లు చేర్చిన ఘనత ఒక్క జగన్‌కే దక్కిందన్నారు. వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో పేదలు, పెత్తందార్లకు మధ్య పోటీ ఉండబోతోందన్నారు. 2014 ఎన్నికల్లోనూ 610 తప్పుడు హామీలిచ్చి మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అన్నారు. సీఎం జగన్ చేస్తున్న మేలు ప్రజలకు తెలియజేస్తూ, టీడీపీ మోసాలు, దగా, కుట్రలను ఎండగట్టాలన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు. 2024 లో జగన్ గెలుపు పేదలకు చాలా అవసరమని, వారి పక్షన మనమంతా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో డి హీరేహాళ్ మండల కన్వీనర్ ఎం.వన్నూర్ స్వామి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, పార్టీ నాయకుడు సింగాడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే పక్కాగా చేపట్టండి



కూడేరు: మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ ఆఫీసర్

కూడేరు/కణేకల్లు/బెళుగుప్ప/కళ్యాణదుర్గం రూరల్: కుల గణన సర్వేని పక్కాగా చేపట్టాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కుష్బు కొఠారి సూచించారు. కూడేరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 1931 తర్వాత మళ్లీ ప్రస్తుతం కుల గణన సర్వే చేపట్టడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కులాల వారిగా ఎంత మంది ఉన్నది పక్కా సమాచారం తెలుసుకోవడానికే ఈ సర్వే జరుగుతోందన్నారు. మండలంలో ఈ నెల 27 నుంచి సర్వే ప్రారంభవుతుందన్నారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సమష్టిగా పనిచేసి తప్పులు లేకుండా సర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగభూషణరెడ్డి, ఏఎస్ఓ ఆశా,ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే కణేకల్లు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ రజాక్‌వలీ, ఈఓఆర్డీ గూడెన్న, ఎంఈఓ భవనీశంకర్ పాల్గొన్నారు. బెళుగుప్ప మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణలో మాస్టర్ ట్రైనర్, ఉరవకొండ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్‌మోహన్, ఎంపీడీఓ జీఎస్ రామచంద్ర, ఈఓఆర్డీ మాధవరెడ్డి, ఎంఈఓ మల్లారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఎంపీడీఓ సాలమాన్, ఎస్‌డబ్ల్యూబీసీ గంగాద్రి, ఈఓఆర్డీ బాలాజీ, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

కూడేరు/వజ్రకరూరు: 6,7,8 తరగతలకు తెలుగు సబ్జెక్ట్ బోధించే ఆత్మకూరు,కూడేరు, బెళుగుప్ప మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు కూడేరులోని హైస్కూల్‌లో కాంప్లెక్స్ స్థాయిలో బోధన నైపుణ్యం మెరుగుదల(లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం) కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్ హెచ్ఎం శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంలోని కేవీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌పీ దుర్గాప్రసాద్, రిసోర్స్‌పర్సన్లు నారాయణ స్వామి, రాజన్న, అబ్జర్వర్ బాషా, హెచ్‌ఎం క్రిష్టా నాయక్,గుంతకల్లు, వజ్రకరూరు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా కూడేరు, వజ్రకరూరు ఎమ్మార్సీ కార్యాలయాల్లో పాఠశాలల అభివృద్ధి ప్రణాళికల తయారీపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా మండలాల ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

సంక్షిప్త సమాచారం

అర్హులందరికీ ఉపాధి పనులు

వజ్రకరూరు: అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించడమే లక్ష్యమని ఏపీఓ లక్ష్మీకాంతబాయి అన్నారు. మంగళవారం మండలంలోని గంజికుంట, కొనకొండ్లలో చేపట్టిన ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. హార్టికల్చర్ కింద నాటిన మొక్కలు, ఇంకుడు గుంతల పనులను తనిఖీ చేశారు. ఏపీఓ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 660 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఈసీ ప్రభాకర్, టీఏలు చంద్రానాయక్, హరి, ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందు పాల్గొన్నారు.

సాగు రైతులకు భూహక్కు పత్రాలు

కుందుర్పి: మెట్ట భూములను ఏళ్ల తరబడి సాగుచేస్తున్న రైతులకు భూహక్కు పత్రాలు అందజేస్తామని తహసీల్దార్ విజయకుమారి అన్నారు. బెస్తరపల్లి, మలయనూరు, బసాపురం రెవెన్యూ గ్రామాల్లో భూములు సాగు చేసేది ఒకరైతే వేరేవారికి గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందించారన్నారు. మంగళవారం కృష్ణాపురం రైతులు భూములను ఏళ్ల తరబడి సాగుచేస్తున్నా పట్టాదారు పాసుపుస్తకాలు మాత్రం మరొకరి పేరిట వెబ్ ల్యాండ్‌లో నమోదయ్యాయని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. నెలరోజుల్లో సాగు రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్‌తో పాటు వీఆర్‌ఓ రాజశేఖర్ తదితరులు సూచించారు.

నేత్రపర్వంగా నలకొండమ్మ ఉత్సవం

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లిలో మంగళవారం గ్రామ దేవత నలకొండమ్మ ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. ఏటా ఖరీఫ్ పంటలు పూర్తయిన తరువాత అమ్మవారి ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం అమ్మవారిని ఎడ్లబండిలో అలంకరించి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఆలయం వరకూ గ్రామోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

రాయదుర్గం రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వేపరాల, ఆవులదట్ల, నాగిరెడ్డిపల్లిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుదారులకు ఏఓ చిక్కణ్ణ, ఈఓ పీఆర్డీ రంగనాయకులు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. నాలుగు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించగా మూడు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. రెండు పోస్టులున్న ఆవులదట్ల గ్రామం నుంచి కేవలం ఒకే దరఖాస్తు వచ్చిందన్నారు. మొత్తం మూడు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఖాళీగా ఉన్న ఆవులదట్ల వలంటీర్ పోస్టుకు మరోసారి దరఖాస్తులను ఆహ్వానిస్తామన్నారు.

వాహనాల వేలం రేపు

కళ్యాణదుర్గం రూరల్: మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు సీఐ సోమశేఖర్ మంగళవారం తెలిపారు. రెండు కార్లు, ఎనిమిది ద్విచక్ర వాహనాలను గురువారం ఉదయం కళ్యాణదుర్గంలోని సెబ్ స్టేషన్ ఆవరణలో వేలం వేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.3,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సీఐ సూచించారు.

యువతి బలవన్మరణం

రాయదుర్గం టౌన్: జీవితంపై విరక్తితో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... కుమ్మరి వీధికి చెందిన తిప్పేస్వామి కుమార్తె శ్రావణి (26) కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో కుటుంబసభ్యులు బెంగళూరులోని ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఆమె మంగళవారం తెల్లవారుజామున కడుపు నొప్పి తాళలేక ఇంట్లోనే విషపు గుళ్లికలు మింగింది. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను తల్లిదండ్రులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం బళ్లారిలోని విమ్స్‌కు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఘటనపై ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.